ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3 జనగామ
బుధవారం 2 జూలై 2025

విప్రచిత్త, మహా వజ్రేశ్వరిగా..

శాకంబరీ వేడుకల్లో భద్రకాళి అవతారాలు



వరంగల్ కల్చరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానంలో కొనసాగుతున్న శాకంబరీ ఉత్సవాలు మంగళ వారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఇచ్ఛాశక్తి కాళీ క్రమాన్ని అనుసరించి అమ్మవారిని విప్రచిత్తగాను.. శోడషీ క్రమాన్ని అనుస రించి ఉత్సవమూర్తిని మహా వజ్రేశ్వరిగాను అలంకరించి భక్తుల దర్శ నానికి ఏర్పాటు చేశారు. విప్రచిత్త అమ్మవారిని ఆరాధిస్తే తత్వజ్ఞా నంతో కూడిన అనుగ్రహం కలుగుతుందని, మహా వజ్రేశ్వరి మాతను ఆరాధిస్తే మనిషిలో వజ్ర సంకల్పం ఏర్పడుతుందని, తన పనిలో కృత కృత్యుడు అవుతాడని అర్చకుడు భద్రకాళి శేషు తెలిపారు. కార్యక్ర మంలో ఈవో శేషు భారతి, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం ధర్నా

ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన



ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పేదలు

పాలకుర్తి, జూలై 1(ఆంధ్రజ్యోతి) : అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, అర్హులైన పేదలకు వెంటనే మంజూరు చేయా లని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్తారం నిరుపేదలు ధర్నా చేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభు త్వం నిరుపేదలకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరి చేసిందని ఆరోపించారు. గ్రామంలో అర్హులైన నిరు పేదలకు ఇళ్ల మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అన్ని పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలకు మంజూరి చేస్తున్నారని విమ ర్శించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగేశ్వ రాచారి, ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల చారి వినతి పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాచెర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, మురళీధర్‌రావు, కర్ర రవీందర్, చింతకింది ఉపేందర్, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ వేణు, కార్ణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచు కత్తి సైదులు, ఎండి. రాజ్‌మహ్మద్ ఉన్నారు.

అధికార 'హస్తం'.. అసంతృప్తే సమస్తం!



పదేళ్ల తర్వాత దక్కిన 'అధికారం' పండుగ అవుతుందనుకుంటే, దండగలా మారింది... మా గోడు వినేవారే లేరు... మమ్మల్ని పట్టించుకున్న వారే లేరు.. ఎంత సేపూ మీ గొడవలేనా...? మా పదవుల సంగతి ఏంది? పార్టీ కోసం కష్టపడితే ఇదా ప్రతిఫలం? ఇలాగైతే మా భవిష్యత్తు ఏమిటి...? ఇది కాంగ్రెస్ కేడర్‌లో నెలకొన్న ఆవేదన. ఒకరకంగా ఆగ్రహపూరితమైన నిలదీత. ఓరుగల్లు కాంగ్రెస్‌లో మునుపె న్నడూ లేని పరిస్థితులు నెలకొన్నాయి. సమస్త క్యాడర్ అసంతృప్తితో రగులు తోంది. ఎమ్మెల్యేలు, మంత్రులు మధ్య విభేదాలతో తమకు గుర్తింపు దక్కటం లేదని ఆవేదన చెందుతున్నారు. అధికా రంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నప్ప టికీ నామినేటెడ్ పదవులు, పార్టీ పదవు లపై ఎమ్మెల్యేలు, ఎంపీలు, కీలక నేతలు దృష్టి పెట్టడం లేదనే అసంతృప్తి ద్వితీయ శ్రేణి నేతల్లో వ్యక్తమవు తోంది. పార్టీ జిల్లా కమిటీలు ఎప్పుడు నియమిస్తారని, మార్కెట్, ఆలయ పాలక మండలితో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు ఎప్పుడు భర్తీ చేస్తారని ద్వితీయ శ్రేణి నాయ కులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

- ఎప్పటికీ మీ లొల్లేనా.. మా గురించి పట్టించుకునేది ఎప్పుడని ప్రశ్న
- 'పవర్' దక్కి ఏడాదిన్నర గడిచినా నామినేటెడ్ పదవుల ముచ్చటేది..?
- మార్కెట్, దేవాలయ కమిటీలతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి పదవులపై దాటవేత
- డీసీసీ కార్యవర్గం, అనుబంధ సంఘాల నియామకాలు ఏవీ..?
- పదవులు, ఆధిపత్యం కోసం నేతల లొల్లితో ద్వితీయశ్రేణి నేతల్లో అసహనం
- కమిటీలు, పదవులు లేకుండా పంచాయతీ ఎన్నికలను ఎదుర్కొనేది ఎలా
- ఓరుగల్లు కాంగ్రెస్ క్యాడర్‌లో అంతర్గతంగా రగులుతున్న అసంతృప్తి

▪ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

ఎమ్మెల్యేలు, మంత్రుల మధ్య విభేదాలపై క్యాడర్‌లో అసంతృప్తి





ఓరుగల్లు కాంగ్రెస్ పార్టీలో సమన్వయం కరువైంది. కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మంత్రులతో పాటు కీలక నేతల మధ్య వర్గ విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ఇటీవల మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యా ఖ్యలతో నివురుగప్పిన నిప్పులా ఉన్న అంత ర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరిప్రకాష్ రెడ్డిలపై మురళి చేసిన అనుచిత వ్యాఖ్యలు రాష్ట్ర కాంగ్రెస్‌లో, క్యాడర్‌లో చర్చనీయాం శంగా మారాయి. దీంతో కొండా దంపతుల కు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు నాయిని రాజేం దర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రా మిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్ర బెల్లి స్వర్ణ తదితరులు అధిష్టానానికి ఫిర్యాదు చయ డమే కాకుండా, మురళిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. మరరోవైపు తమపై ఫిర్యాదు చేసిన నేతలపై కొండా మురళి కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవికి ఫిర్యాదు చేశారు. తమపై మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

పరస్పర ఫిర్యాదులతో ఓరుగల్లు కాంగ్రెస్‌లో విభే దాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. ఈ నెల 5వ తేదీలోగా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని కొండా మురళికి క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి నోటీసులు ఇవ్వడంతో ఉత్కంఠ నెలకొంది. మరో వైపు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నుంచి అభ్యర్థిని తానే అనేలా కొండా దంపతుల కుమార్తె సుస్మిత పటేల్ ఇన్‌స్టాలో తన ప్రొఫైల్ మా ర్చుకుంది. ఇప్పటికే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డితో కొండా దంపతులకు విభేదాలు తీవ్రంగా ఉండటంతో సుస్మిత పోస్టు పరకాల కాంగ్రెస్‌లో గ్రూపుల లొల్లికి మరింత ఆజ్యం పోసిందనే చర్చ జరుగుతోంది.

ఇక ములుగు కాంగ్రెస్‌లో ముసలం మంత్రి సీత క్కకు ఇబ్బందిగా మారింది. పార్టీ ములుగు జిల్లా అధ్య క్షుడు పైడాకుల అశోక్ దందాలు చేస్తూ పార్టీని నాశనం చేయడమే కాకుండా, మంత్రి సీతక్కను తప్పు దారి పట్టిస్తున్నారని, పార్టీ కోసం పని చేసే కార్యకర్త లకు అన్యాయం జరుగుతోందని నాగన్న పేరుతో ఏఐ సీసీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యా దు చేసిన కాపీలను సోమవారం హనుమకొండ కాం గ్రెస్ కార్యాలయంలో మీడియాకు అందించారు. ఇది

(మిగతా 5వ పేజీలో...)

పకడ్బందీగా జిల్లాలో పారిశుధ్య నిర్వహణ

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పారిశుధ్య నిర్వ హణ పకడ్బందీగా జరుగుతోందని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. తమిళనాడు సర్పంచ్ బృందం మంగళవారం జిల్లాలో పర్యటించింది. అనంతరం వారితో కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ, తడి, పొడి చెత్త నిర్వహణ ద్వారా వస్తున్న ఆదాయం, నర్సరీలో మొక్కల పెంపకంపై వివరించారు. ఇంకుడు గుంతల నిర్మాణం, పంటల సాగు, పక్కాగా శానిటేషన్ నిర్వహణ వలన సీజనల్ వ్యాధులను అరికడుతున్న తీరును వివరించారు. సమావేశంలో జడ్పీ సీఈవో మాధురి షా, డీపీవో స్వరూప పాల్గొన్నారు.

ప్రాణాలు పోసేది వైద్యులే..

జనగామ కల్చరల్(ఆంధ్రజ్యోతి): ప్రాణాలు పోసేది, కాపాడేది వైద్యులని, వారిని గౌరవించడం మన ధర్మమని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. డాక్టర్స్‌డేను పురస్కరించుకొని మంగళవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ అధ్యక్షత వహించగా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ఐఎంఏ సభ్యులు సహకరించాలన్నారు.

అనంతరం రక్తదాతలకు కలెక్టర్ సర్టిఫికేట్లు అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు డి.లవకుమార్‌రెడ్డి, డీఎంహెచ్‌వో మల్లికా ర్జునరావు, అన్వర్, శ్రీనివాస్, మాచర్ల బిక్షపతి, ప్రముఖులు కన్నా పరశురాములు, కృష్ణ జీవన్ బజాజ్, దేవరాజ్, సీహెచ్.రాజమౌళి, కృష్ణ, దోర్నాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



తమిళనాడు సర్పంచ్ బృందంతో కలెక్టర్, అధికారులు

నెరవేరిన ఆశలు..

- 20 ఏళ్ల తర్వాత వసతి గృహానికి మోక్షం
- రూ.63.5లక్షలతో పూర్తైన నూతన భవనం
- వసతి గృహంతోపాటు, ఆశ్రమ పాఠశాల సేవలు
- కడియం చొరవతో అందుబాటులోకి

4



నిర్మాణం పూర్తైన తర్వాత హాస్టల్ భవనం

మునిసిపల్ ఎన్నికలు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ అబ్బాస్

జనగామ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ ఎన్నికలను నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఎండీ అబ్బాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ సమావేశాన్ని జనగా మలోని గిర్నిగడ్డలో మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా అబ్బాస్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మునిసిపల్ ఎన్నికలు నిర్వహించకపోవ డంతో పట్టణంలో ప్రజా సమస్యలు ఎక్కడికక్కడే పేరుకు పోయాయన్నారు. పాలకవర్గం లేకపోవడంతో ప్రజల సమస్యల పరిష్కారం కోసం మునిసిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో మునిసిపల్ ఎన్నికల నిర్వహించకుండా కాలయాపన చేస్తూ ప్రజల సమస్యలను గాలికి వదిలివేసి కాలం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎన్నికలు నిర్వ హించి పట్టణాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. సమావేశంలో మోకు కనకరెడ్డి, జోగు ప్రకాశ్, అజారుద్దీన్, బాల్నే వెంకటమల్లయ్య, కల్యా ణం లింగం, పల్లెర్ల లలిత పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన స్వరూప రాణి



కలెక్టర్‌కు పూలబొకేను అందజేస్తున్న స్వరూప రాణి

జనగామ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జనగామ రోడ్లు, భవనాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా స్వరూపరాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాల యంలోని కలెక్టర్ చాంబర్‌లో స్వరూప రాణి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను మర్యాదపూ ర్వకంగా కలిసి పూలబొకేను అందజేశారు.

గోరింట పూసింది.. 5

ఆషాఢ మాసం గోరింటాకు ప్రత్యేకం

చేతులకు, కాళ్లకు పెట్టుకుంటే చర్మ వ్యాధులు దూరం

పంటపై విషం 6

పెరిగిన రసాయన ఎరువుల వాడకం

విషతుల్యమవుతున్న ఆహార పదార్థాలు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

- కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- సెర్ప్ అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాత్యాయని దేవి



మాట్లాడుతున్న కాత్యాయనిదేవి

రఘునాథపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా అభి వృద్ధి చెందినప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందని రాష్ట్ర సెర్ప్ అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాత్యాయని దేవి అన్నా రు. మంగళవారం జరిగిన మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్యను ఈసీ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. అంత కుముందు మండల సమాఖ్య, గ్రామ సంఘాల పని తీరు, బుక్ కీపర్లు, సీఆర్పీ నిర్వహణపై సమీక్షించారు. కాత్యాయని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నా రు. సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందడానికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వ రులను చేయాలనే లక్ష్యంతో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్య క్రమంలో రాష్ట్ర సెర్ప్ డైరెక్టర్ నవీన్, డీఆర్డీవో ఎన్.వసంత, ఏపీడీలు ఎండి.నూరోద్దిన్, రవిందర్ రావు, డీపీఎంలు బి.శ్రీనివాస్, కరుణాకర్, ఏపీఎంలు కె.సారయ్య, మురారి, సీసీలు రీనావతి, సంపత్, ఎల్లస్వా మి, సరోజన, ఉమ, భాగ్యలక్ష్మి, నవభారతి మండల సమాఖ్య అధ్యక్షు రాలు కె.వసంత, హైమావతి, శ్యామల పాల్గొన్నారు.

గిరిజన సమస్యలను పరిష్కరించాలి

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అజ్మీర స్వామి నాయక్

జనగామ రూరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గిరిజనలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర కార్యదర్శి అజ్మీర స్వామి నాయక్ డిమాండ్ చేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎల్‌హెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి నాయక్ పోరాటాలతోనే లంబాడి హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొర్ర రాజేందర్, వాంకుడోత్ అనిత, నరేశ్, భిక్షపతి, కొమురెల్లి రాజు, మీట్యా, కనుకరాజు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎల్‌హెచ్‌పీఎస్ జెండా ఆవిష్కరణ

PM SHRI KENDRIYA VIDYALAYA WARANGAL
Near Rajiv Gruhakalpa, Battupalli, Kadipikonda Vill. Kazipet, Hanamkonda Dist.
WALK - IN - INTERVIEW
Eligible candidates are invited to attend a Walk-in Interview for preparing a panel of teachers for appointment on a **CONTRACTUAL BASIS** against vacancies for the session 2025-26 in the following categories:
Important Instructions:
◆ Candidates must bring original documents and a set of self-attested photocopies.
◆ Registration closes at 10:00 AM on 06.07.2025 (Sunday)
◆ Detailed eligibility criteria and the bio-data form can be accessed from the website https://warangal.kvs.ac.in
1. TGT (Social Science) Date : 06.07.2025
2. Coaches (Music & Dance) Date : 06.07.2025
Venue & Registration:
PM SHRI KV WARANGAL, KADIPIKONDA.
Date : 06-07-2025 (Sunday)
Sd/- Principal

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం కలర్ స్క్వేర్ సెం.మీ. మాత్రమే Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

దేవాలయాల అభివృద్ధికి నిధుల మంజూరు

ములుగు, జూలై 1(ఆంధ్రజ్యోతి): ములుగు నియోజక వర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి రూ. 1.42 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ రాజేందర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజవకర్గ ఆలయాలకు సీజీఎఫ్ నిధులు మంజూరయ్యేలా మంత్రి సీతక్క కృషి చేశారని తెలిపారు. గోవిందరావుపేట మండలంలోని బుస్సాపూర్ జానకిరామాలయ అభివృద్ధికి రూ. 12 లక్షలు, ములుగు మండలం జగ్గన్నపేట పుట్ట మల్లికార్జునస్వామి దేవాలయానికి రూ. 30 లక్షలు, పట్టణంలోని నాగేశ్వరస్వామి ఆలయానికి రూ. 20 లక్షలు, రామాలయం అభివృద్ధికి రూ. 10 లక్షలు, జేడీమల్లంపెల్లిలోని వెంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.20 లక్షలు, కొత్తగూడ మండలం గుంజేడులోని ముసలమ్మ ఆలయానికి రూ. 50 లక్షలు మంజూరయ్యాయని వివరించారు. దేవాలయాల అభివృద్ధికి నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు రాజేందర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

కాళేశ్వరంలో భక్తుల సందడి



గోదావరిలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

మహదేవపూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో మంగళవారం భక్తజనం పోటెత్తారు. ముందుగా గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ముక్తీశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు, బిళ్వ పత్రి పూజలు చేశారు. అనంతరం శుభానందదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, పసుపు కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు, దేవస్థాన సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖిలావరంగల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అధికమార్కులు సాధించిన శ్రీవైష్ణవ విద్యార్థులకు ఈ నెల 20న ప్రతిభాపురస్కారాలు అందజేస్తామని శ్రీ వైష్ణవ సంఘం అధ్యక్ష ప్రధానకార్యదర్శి, కోశాధికారి వెలగలేటి సేనాచార్యులు, గోవర్ధన రంగాచార్యులు, డింగిరి శ్రీకాంత్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. టెన్త్‌లో 540మార్కులకు పైబడి, ఇంటర్‌లో 900 మారకులకు పైబడి వచ్చిన విద్యార్థులు అర్హులన్నారు. అర్హత కలిగిన శ్రీవైష్ణవ విద్యార్థులు పాస్‌మెమో, ఆధార్‌కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలను సంస్థ కోశాధికారి డింగిరి శ్రీకాంత్‌కు 9030146069 నెంబర్‌కు 10వ తేదీలోపు వాట్సాప్ చేయాలన్నారు. వారికి వరంగల్ శివనగర్‌లోని శ్రీవైష్ణవసంఘం కార్యాలయంలో ఈ నెల 20న అవార్డులను అందిస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి Classifieds

WANTED
★ Wanted HR, Accountant, Marketing Boys & Girls, Receptionists, Computer Operators. With Good Communication skills. Contact : 9393113929
AJW-7665

WANTED TEACHERS
★ LKG to 7th : English, Maths, Science. Music (Voeailance) Dance, (Classical) Drawing & Craft, Calligraphy (Hand Writing). School your application through wathsapp. No. 9989197407. Shantiniketan High School, Near : Durgeshwara Swamy Temple, Warangal.
AJW-17732

WANTED
★ బేస్ లైఫ్ హస్పిటల్, కాకాజీ కాలనీ హన్మకొండలో పని చేయుటకు PRO'S (సొంత టు వీల్లర్ వెహికిల్) & నైట్ డ్యూటీ ఆయాలు మరియు ఆయాలు / స్వీపర్స్ 8 గం॥ డ్యూటీ మూడు షిఫ్ట్ చేయుటకు కావలెను. సం॥ప్ర॥ 9989510003, 9032753764
AJW-243208

WANTED
★ హైదరాబాద్, గచ్చిబౌలిలోని ఇంట్లో పనిచేయుటకు పనిమనిషి (స్త్రీ) మరియు డ్రైవర్లు-2 కావలెను. ఆకర్షణీయమైన జీతం. సం॥ప్ర॥ 9885479100, 9700483111.
AJW-243329

WANTED
★ వర్ధన్నపేట, మహబూబాబాద్, నర్సంపేట్, ములుగు, చేర్యల, జనగాం, వరంగల్, హంటర్ రోడ్, పాలకుర్తి, మంగపేట్, భూపాలపల్లి, ఏరియాలలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను మరియు ఫీల్డ్ ఆఫీసర్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ కావలెను.సం॥ప్ర॥ 9121167235, 7386322260
AJW-243212

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటర్స్ అర్జెంటుగ కావలెను. జీతం : 8,000 నుండి 10,000. సం॥ప్ర॥ 9000463426
AJW-243213

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000 నుండి 14,000. సం॥ప్ర॥ 9666336163
AJW-243214

FLATS FOR SALE
★ 1 BHK, 2 BHK & 3 BHK Flats with all facilities are for Sale @ 941 Sqft to 1914 Sqft with Reasonable prices at Vikas Nagar and Basit Nagar. Cell.No : 8897221187, 91775923357
AJW-243323

TO - LET
★ హన్మకొండ, సాయినగర్, బాలసముద్రంలో 700 చ॥గ॥లలో షటిల్‌కోర్టు, వర్కర్ రూము గల డబుల్ బెడ్‌రూము గలది. కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9866909988, 9493976719
AJW-243322

TO - LET
★ Hanumakonda 100 Ft. Darga Road, Gr.Flr-1600 Sft., 1st Flr + 2nd Flr. Each 2000 Sft. Commercial Building for Rent to Offices, Schools, Colleges etc., Cont : 9247145699
AJW-7666

WATER PROOFING
★ బిల్డింగ్ లీకేజస్, రూఫ్/స్లాబ్ లీకేజస్, సైడ్ వాల్స్ (నిమ్ము), వాటర్ ట్యాంక్స్ మొదలగునవి వాటర్ ప్రూఫింగ్ రసాయనాల ద్వారా నివారింపబడును. 10 సం॥ గ్యారెంటీ. సం॥ప్ర॥ 7386961381
AJW-243330

ఉచిత అడ్మిషన్లు
★ ల్యాబ్, ఎక్స్‌రే, అనస్తీయ టెక్నిషియన్ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, మేల్ నర్సింగ్ చదువు మరియు ప్రాక్టికల్ ఉద్యోగం. సం॥ప్ర॥ 9177631014
AJW-243215

ఉద్యోగావకాశాలు
★ NK అగ్రో ఎక్స్‌పోర్ట్ Pvt.Ltd, తొడేళ్ళగూడెం గ్రా, దోర్నకల్ మం, మహబూబాబాద్ జిల్లాలో పని చేయుటకు చిల్లిపౌడర్ మెషినరీ ఆపరేటర్స్-3 No.s కావలెను. అర్హత : ITI / పాలిటెక్నిక్ డిప్లొమా (ఏదైనా బ్రాంచ్), మెషీన్ ఆపరేటర్‌గా 3 నుండి 4 సం.లు అనుభవము వుండాలి. సంప్ర॥ 9949976505, మెయిల్ : hr@nkexpo.com
AJG-238772

LOST OF DOCUMENT
★ I, Juluru Chandra Mouli, S/o. J. Ramulu, H.No : 16-3-1016, Vidyanagar Colony, fort Road, Khila Warangal, Warangal, T.G., Have Lost my Original Document Bearing **Regd. No: 7811/2012,** at Sub Register Office, Keesara. Have lost by house Shifting from Kashibugga to Vidyanagar Colony, If anybody found Please Contact : 9346349960
AJW-243328

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

నెరవేరిన ఆశలు..

● 20 ఏళ్ల తర్వాత భవనానికి మోక్షం ● వసతి గృహంతోపాటు, ఆశ్రమ పాఠశాల సేవలు
● రూ.63.5లక్షలతో పూర్తయిన నిర్మాణం ● కడియం చొరవతో అందుబాటులోకి..



హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడియం (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నిరుపేద గిరిజన విద్యార్థుల నిరీక్షణ 20ఏళ్ల తర్వాత ఎట్టకేలకు ఫలించింది. వసతి గృహం భవన నిర్మాణ పనుల జాప్యంతో ఇన్నాళ్లు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే కడియం చొరవతో భవనం పూర్తవడంతో ప్రస్తుతం తరగతులు జరుగుతుండడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ మండల పరిధిలోని గిరిజన తండాలకు చెందిన విద్యార్థుల కోసం హాస్టల్ వసతి కల్పించడంలో భాగంగా గిరిజన వసతి గృహాలను అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. మొదట్లో వసతి గృహాలను ప్రైవేట్ భవనాల్లో ఏర్పాటు చేయడంతో అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. దీంతో టీడీపీ హయాంలో అప్పటి భారీనీటిపారుదల శాఖ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గిరిజన హాస్టల్ భవనానికి నిధులు మంజూరు చేయడంతోపాటు నవంబరు 2003లో వసతి గృహాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రైవేట్ భవనంలో వసతి గృహాన్ని నిర్వహించారు. నూతన వసతి గృహాన్ని నిర్మించాలనే డిమాండ్‌తో ఏప్రిల్ 2005లో అప్పటి గిరిజన, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి రెడ్యానాయక్ రూ.25లక్షల నిధులతో వసతి గృహం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి నిధులు సరిపోవడం లేదని అర్ధాంతరంగా వదిలేశాడు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం భవనం నిర్మాణం పూర్తి చేస్తుందని భావించినా కార్యరూపం దాల్చలేదు. పశువుల పాకగా, పందుల అవాసంగా, మారడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది.



ఆశ్రమ పాఠశాలలో ప్రార్థనలు చేస్తున్న విద్యార్థులు

20 ఏళ్ల తర్వాత..

2005లో అప్పట్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వసతి గృహం నిర్మాణ పనులు ప్రారంభిస్తే, ప్రస్తుతం మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో పనులు పూర్తవడం గమనార్హం. ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో పనుల పునరుద్ధరణకు ప్రభుత్వం రూ.63.5లక్షల నిధులను మంజూరు చేసింది. దీంతో భవనం పూర్తయి విద్యార్థులకు అందుబాటులోకి వచ్చింది.

గిరిజన అశ్రమ పాఠశాలగా...

జూన్ 25న ఐటీడీఏ అధికారులతో కలిసి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఇక నుంచి భవనం వసతి గృహం మాత్రమే కాదని, గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలగా మార్చడం జరుగుతుందని స్పష్టం చేశారు. కడియం ప్రకటన అనంతరం 3 నుంచి 7వ తరగతి వరకు తరగతులను ప్రారంభించారు. స్టేషన్‌ఘన్‌పూర్ కేంద్రంగా గిరిజన బాలుర ఆశ్రమ బాలుర పాఠశాల ఏర్పాటుతో స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్, పాలకుర్తి, చిలుపూరు, రఘునాథపల్లి మండలాల పరిధిలోని సుమారు 150 తండాలకు చెందిన విద్యార్థులకు మేలు జరగనుంది. వసతిగృహం ఆశ్రమ పాఠశాలగా రూపాంతరం చెందడంతో గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

ఆశ్రమ పాఠశాలగా మార్చడం గొప్ప విషయం



గిరిజన వసతి గృహాన్ని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలగా మార్చడం గొప్ప విషయం. ఈ ప్రాంతంలోనే వందలాది మంది గిరిజన విద్యార్థులకు మేలుగా జరుగనుంది. ఇప్పటి వరకు 3 నుంచి 7వ తరగతి వరకు 85మంది గిరిజన విద్యార్థులు పాఠశాలలో చేరారు. వచ్చే విద్యా సంవత్సరంలో 8వ తరగతి ఏర్పాటు చేస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

- సోమ్లానాయక్, పాఠశాల హెచ్‌ఎం

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



గత 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆశ్రమ బాలుర పాఠశాల ఏర్పాటు సంతోషకరం. ఈ ప్రాంతంలో ఆశ్రమ బాలుర పాఠశాల లేక పోవడంతో విద్యార్థులకు చదువుకు దూరమవుతున్నారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించి, పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మించడం, గ్రౌండ్‌ను లెవలింగ్ చేయాలి. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- లకావత్ చిరంజీవి, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి

డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తి చేయండి

కలెక్టర్‌కు బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడి వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న లక్ష్మణ్‌బాబు

ఏటూరునాగారం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): పేదల కోసం మంజూరైన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ దివాకరకు బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు(లక్ష్మణ్‌బాబు) విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులతో కలిసి కలెక్టర్‌ను ఆయన మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. 2017 మార్చి 28న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏటూరునాగారంలోని 4వ వార్డులో సుమారు 51 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం మంజూరు చేసిందని, ఎనిమిదేళ్లు గడిచినా ఇప్పటివరకు నిర్మాణం పూర్తి కాలేదని తెలిపరాు. లబ్ధిదారులు పూరి గుడిసెల్లో నివసిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని, గోదావరి వరదల సమయంలో పాములు, విష పురుగుల బెడదతో భయభ్రాంతులకు గురవుతున్నారని వివరించారు.

ఇద్దరు విద్యార్థుల అదృశ్యం

● సికింద్రాబాద్‌లో ఆచూకీ లభ్యం

కురవి, జూలై 1 (ఆంధ్రజ్యోతి) :కురవి ఏకలవ్య మోడల్‌స్కూల్ నుంచి పదవ తరగతి చదివే ఇద్దరు బాలురు గుగులోతు రామ్, బానోత్ తనీష్‌లు అదృశ్యమైనట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. మంగళవారం ఉదయం 5.30 గంటలకు హాస్టల్ ప్రహరీగోడ దూకి విద్యార్థులు వెళ్లిపోయినట్లు ప్రిన్సిపల్ ప్రదీప్ ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అయితే సాయంత్రానికి విద్యార్థులు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రైల్వే పోలీసుల ఆధ్వ ర్యంలో ఉన్నట్లు సమాచారం అందినట్లు ఎస్సై తెలిపారు.

జూన్‌లో 80 శాతం బొగ్గు ఉత్పత్తి



వివరాలు వెల్లడిస్తున్న జీఎం రాజేశ్వర్‌రెడ్డి

కృష్ణకాలనీ, జూలై 1 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని నాలుగు అండర్ గ్రౌండ్ మైన్లు, రెండు ఓసీల నుంచి జూన్‌లో 80 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలవారి ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. కేటీకే 1 ఇన్‌క్లైన్‌లో 20,500 టన్నుల లక్ష్యం ఉండగా 13,201 టన్నుల ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. కేటీకే 5లో టార్గెట్ 24,600 కాగా 11,454 టన్నులు, కేటీకే 6 ఇన్‌క్లైన్‌లో 14,800 టన్నులకు 9,466 టన్నుల ఉత్పత్తి, కేటీకే 8 ఇన్‌క్లైన్‌లో 22,900 టన్నులక 12,979 టన్నులు సాధించినట్లు వివరించారు. వీటితో పాటు కేటీకే ఓసీ-2లో లక్ష టన్నుల టార్గెట్ ఉండగా 1,24,533 టన్నులు, కేటీకే ఓసీ-3లో 1,60,000 టన్నులకు 1,12,543 టన్నుల బొగ్గు ఉత్పత్తి వెలికి తీసినట్లు తెలిపారు.

జూలైలో ఏరియాలో 2,91,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నామని జీఎం చెప్పారు. దీన్ని అధిగమించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటూ జీఎం కవీంద్ర, అధికారులు జ్యోతి, సురేఖ, మారుతి, ప్రసాద్, కార్తీక్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాతో ప్రయోజనాలు

బయ్యారం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నానో యూరియా వాడకం వల్ల రైతులు పలు రకాల ప్రయోజనాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి (ఏవో) రాంజీ నాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం గంధంపల్లి గ్రామంలో నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఒక ఎకరానికి 500 ఎంఎల్ నానో యూరియా ద్రవం వాడితే సరిపోతుందన్నారు. తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో దీనిని వినియోగించటంతో పాటు ఎదుగుదలలో కూడా ఆశించిన ప్రయోజనాలు కనబర్చనున్నట్లు రైతులకు ఏవో అవగాహన కల్పించారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు

● తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు
● మహబూబాబాద్‌లో అత్యధికంగా 60 మిమీ వర్షం

హనుమకొండ, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలో మంగళవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. పగలు వాతావరణం మేఘావృతమై ఉండి.. రాత్రంతా వర్షాలు కురుస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 60 మిమీ వర్షపాతం నమోదైంది. కొత్తగూడ మినహా జిల్లాలోని అన్ని మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బయ్యారం మండలంలో భారీ వర్షం కురిసింది. జనగామ జిల్లాలో కూడా వర్షం విస్తృతంగానే పడింది. 42.8 మిమ వర్షపాతం నమోదైంది. రఘునాథపల్లి, చిల్పూరు మినహా జిల్లాలోని మిగతా అన్ని మండలాల్లో భారీగానే వర్షం కురిసింది.

జనగామ మండలంలో అత్యధికంగా పడింది. వరంగల్ జిల్లాలో 23.5 మిమీ వర్షం కురిసింది. వర్ధన్నపేట, రాయపర్తి, పర్వత గిరి, నెక్కొండ, చెన్నారావుపేట, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది హనుమకొండ జిల్లాలో 28.9 మిమీ వర్షపాతం నమోదైంది. కమలాపూర్, ఐనవోలు, ఆత్మ కూరు, మండలాల్లో వర్షం కురిసింది. ములుగు జిల్లా మల్లం పల్లిలో 18.8 మిమీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 15.2 మిమీ వర్షం కురిసింది సాయంత్రం 6 గంటల నుంచి వరంగల్ నగరంలో జోరుగా వర్షం పడడం మొదలైంది. లోతట్టు ప్రాంతాల జలమయ మయ్యాయి. ఉమ్మడి జిల్లాలో మరో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళ, బుధవారాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది., 3,4 తేదీల్లో వర్ష తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

మంత్రి సురేఖ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

రాష్ట్ర ఎన్నికల అధికారికి నన్నపునేని ఫిర్యాదు



రాష్ట్ర ఎన్నికల ఉప ప్రధాన అధికారికి ఫిర్యాదు ఇస్తున్న నరేందర్

మట్టెవాడ జూలై 1, (ఆంధ్రజ్యోతి): గత శాసనసభ ఎన్నికల్లో రూ.70 కోట్ల ఖర్చు చేశామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు చేసిన వ్యాఖ్యలపై వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల ఉపప్రధాన అధికారి డి. హరిసింగ్‌కు ఫిర్యాదు చేశారు. వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు కొండా సురేఖ సభత్వాన్ని రద్దు చేసి అనర్హులిగా ప్రకటించాలని అందులో పేర్కొన్నారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. తూర్పు ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ భర్త 2023 శాసనసభ ఎన్నికల్లో రూ. 70 కోట్లు ఖర్చు చేశామని చెప్పినందున విచారణ చేపట్టి తక్షణమే కొండా సురేఖ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ లీగల్ కన్వీనర్ భరత్‌కుమార్, రాకేశ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపిక కోసం ఈ నెల 13 వరకు 'ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ/జిల్లా పరిషత్/ఎయిడెడ్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుండి 2025 విద్యాసంవత్సరంకు గాను భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు.

ఆసక్తిగల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో http://nationalawardstoteachers.education.gov.inవెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చే సుకొని రెండు ప్రతులను సంబంధిత మండల విద్యాశాఖాధికారి ద్వారాలో ఈనెల 14 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలోని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంపిక మార్గదర్శకాల కోసం పైవెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు హలావత్ లింగన్న డిమాండ్ చేశారు. మహబూబాబాద్ వివేకనంద సెంటర్‌లో మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డిలోని కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదంలో 37 మంది కార్మికులు మృతి చెందారని, మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారని వారందరికి రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ప్రమాదానికి కారకులైన ఫ్యాక్టరీ యాజమాడిపై క్రిమినల్‌కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. పర్వత కోటేష్, జబ్బార్, లక్ష్మయ్య, కృష్ణ, సురేష్, లింగన్న పాల్గొన్నారు.

నిధులు విడుదలైనా పనులేవి ?

● ప్రమాదకరంగా లోలెవల్ బ్రిడ్జిలు
● రూ.18 కోట్ల 39 లక్షలు మంజూరు
● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ఫత్తేపురం-చెర్లపాలెం మధ్య ప్రమాదకరంగా ఉన్న వాగు

తొర్రూరు రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న లోలెవల్ బ్రిడ్జిలు ప్రమాదకరంగా ఉన్నాయి. వర్షాలు కురిసిన సమయంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో అకాల వర్షాలతో చెరువులు నిండి మత్తడి పడ్డాయి. ఆ వరద ఉధృతికి గుర్తూర్-కంఠాయపాలెం మధ్య ఉన్న కంఠాయపాలెం పెద్దచెరువు వద్ద ఒకరు, వెంకటాపురం మత్తడి వద్ద మరొకరు మృతి చెందారు. ఫత్తేపురం-చెర్లపాలెం గ్రామాల మధ్య ఉన్న వాగు వర్షాలకు ధ్వంసమైంది. దీంతో తరచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మడిపల్లి-కంఠాయపాలెం గ్రామాల మధ్య చెరువులు మత్తడి పోయడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల్లో బ్రిడ్జిలు నిర్మాణానికి పీఎంజీఎస్‌వై పథకం కింద గత అక్టోబరులో రూ.18 కోట్ల 39 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. నిధులు మంజూరై ఏడాది గడుస్తున్నా అధికారులు ఎలాంటి పనులు చేపట్టిన దాఖలాలు లేవు.

నిధులు మంజూరైనా..

తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాల మధ్య నిర్మించే ఆరు బ్రిడ్జిలకు గత అక్టోబరులో రూ.18.39కోట్లు మంజూరైనా ఎలాంటి పనులు ప్రారంభించలేదు. కంఠాయపాలెం-గుర్తూర్ గ్రామాల మధ్య ఉన్న చెరువు మత్తడి వద్ద నిర్మించే బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.52కోట్లు, కంఠాయపాలెం-మడిపల్లి గ్రామాల మధ్య రూ.3.30 కోట్లు, చీకటాయపాలెం-హరిపిరాల మధ్య రూ.2.25కోట్లు, తొర్రూరు నుంచి గోపాలగిరి వయా చెర్లపాలెం మధ్య రెండు బ్రిడ్జి నిర్మాణాలకు రూ.4.87కోట్లు, తొర్రూరు మండలం అమర్‌సింగ్ తండా పెద్దవంగర మండలం బీసీ తండా వయా సూర్యాతండా మధ్య బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.45కోట్లు మంజూరయ్యాయి.



కంఠాయపాలెం-గుర్తూర్ మధ్య ఉన్న కంఠాయపాలెం మత్తడి

టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తి చేశాం

తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో నిర్మించే బ్రిడ్జి పనులకు టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తి చేశాం. త్వరలో పనులు ప్రారంభిస్తాం. వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.

- దయాకర్ , ఏ.ఈ., తొర్రూరు



నారాయణపురంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న రైతులు

నారాయణపురంలో మళ్లీ రైతులు దీక్షలు

పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్

కేసముద్రం, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మండలం నారాయణపురంలో ఎంజాయ్‌మెంట్ సర్వే ఆధారంగా పట్టాదారు పాస్‌పుస్తకాలివ్వాలనే డిమాండ్‌తో ఆ గ్రామ రైతులు మంగళవారం రిలే నిరాహా దీక్షలు ప్రారంభించారు. గ్రామ బొడ్రాయి వద్ద టెంటు వేసి దీక్షకు కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు బాధిత మాట్లాడుతూ తాము 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను 2017 భూ ప్రక్షాళనలో గ్రామంలోని 1,827 ఎకరాలను అటవీశాఖ భూములుగా పేర్కొంటూ పట్టాలన్నీ రద్దు చేసిందని తెలిపారు. అప్పటి నుంచి పలుమార్లు ఆందోళనల ఫలితంగా కొంతమందికి 1,398 ఎకరాలకు రైతు, తండ్రిపేరు 'అడవి'గా పేర్కొంటూ ధరణిలో నమోదు చేశారని తెలిపారు. ఆ తర్వాత సచివాలయం ముట్టడి చేయగా జీవో నెంబరు 94ను జారీ చేసి రైతు, తండ్రిపేరు 'అడవి'ని తొలగించారని చెప్పారు.

2022లో 145 మంది రైతుల దరఖాస్తులు మిస్సింగ్ సర్వే నెంబర్ విభాగంలో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ రైతులకు పాస్‌పుస్తకాలు ఇచ్చేందుకు అవకాశం ఉన్నప్పటికీ అధికారులు జారీ చేయడం లేదని తెలిపారు. అలాగే వెయ్యి ఎకరాల్లో సుమారు 700 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు రావాల్సిఉందని తెలిపారు. ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో తమకు పట్టాలు రావడంలేదని ఆరోపించారు. ఇప్పటికే తాము ఏడేళ్లుగా రైతుబంధు, రైతుభరోసా, రైతుబీమా, రుణమాఫీ పథకాల్లో కోట్ల రూపాయలను నష్టపోయామని తెలిపారు. ఇప్పటికైనా తమకు ఎంజాయ్‌మెంట్ సర్వే ప్రకారం పట్టాదారు పాస్‌పుస్తకాలివ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి, మాజీ సర్పంచ్ పి.లక్ష్మిపతి, నర్సింహారెడ్డి, అమరేందర్‌రెడ్డి, చుక్కారెడ్డి, వెంకట్‌రెడ్డి, భీమ, సురేందర్, దేవ, వీరన్న, శంకర్, హేమ్లా, రమేష్, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోరింట పూసింది..



ఆషాడ మాసం గోరింటాకు ప్రత్యేకం

- చేతులకు, కాళ్లకు పెట్టుకుంటే చర్మ వ్యాధులు దూరం
- సౌభాగ్యానికి, శ్రేయస్సుకు సంకేతమని మహిళల నమ్మకం

వెంకటాపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఆధ్యాత్మికతతో పాటు ఆనందం పంచే మాసం ఆషాడం. ఈ మాసంలో లభించే గోరింటాకు అంటే మహిళలు ఎంతో మక్కువ చూపుతారు. గోరింటాకు పెట్టుకోవడం వెనుక పలు శాస్త్రీయ ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వర్షకాలంలో గోరింటాకు పెట్టుకుంటే చర్మ వ్యాధుల నుంచి రక్షణ పొందొచ్చనే అభిప్రాయం ఉంది. గోరింటాకు మందారంలా పండితే మంచి భర్త దొరుకుతుతాడని, అదే వివాహితలైతే వారి కడుపు పండుతుందని, కాపురం చక్కగా ఉంటుందని పెద్దవాళ్లు అంటుంటారు.. ఈ నమ్మకాలు ఎలా వున్నా గోరింటాకును శుభానికి చిహ్నంగా భావిస్తారు. గోరింటాకుతో ఎర్రగా పండిన చేతులను భర్తకు చూపిస్తూ మహిళలు మురిసిపోతుంటారు. గ్రామాల్లో సాముహికంగా మహిళలు ఒకచోట చేరి గోరింటాకు సేకరిస్తారు. సంప్రదాయ పద్ధతిలో రోలులో గోరింటాకును నూరుతారు. అంతా ఒకచోట చేరి పాటలు పాడుతూ ఒకరికొకరు పెట్టుకుంటారు.

గోరింటాకుతో ప్రయోజనాలు ఇలా...

- చర్మ వ్యాధుల నుంచి రక్షణ
- ఒంట్లోని వేడిని తగ్గిస్తుంది.
- రోగ నిరోధకశక్తిని పెంచుతుంది.
- రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.
- గోళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

గోరింటాకు దోషాలను నివారిస్తుంది..

గోరింటాకును శుభకార్యాలు, పండుగలప్పుడు పెట్టుకోవడం ఆనవాయితీ. కొన్ని సంప్రదాయాల ప్రకారం గోరింటాకు గర్భాశయ దోషాలను తొలగిస్తుందని, స్త్రీ ఆరోగ్యాన్ని కాపాడుతుందని నమ్ముతారు. ఆయుర్వేదంలో గోరింటాకు వేర్లు, బెరడు, ఆకులు, పూలు, విత్తనాలు అన్నీ ఔషధగుణాలు కలిగి ఉన్నాయని చెబుతారు. ఆషాడంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా సౌభాగ్యాన్ని పొందిన వారవుతారని అంటున్నారు.





గోరింటాకు సౌభాగ్యాన్ని గుర్తు చేస్తుంది

ఆషాడంలో కొత్త పెళ్లి కూతుళ్లు తమ పుట్టింటికి చెరుకోవడం ఆనవాయితీ. ఆ సమయంలో తమ చేతులకు పండించుకునే గోరింటాకు వారికి తమ సౌభాగ్యాన్ని గుర్తు చేస్తుంది. పుట్టింట ఉన్న మనస్సు మెట్టినింట ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తుంది. వేళ్లకు గోరింట పెట్టుకోవడం వల్ల కంటికి నదురుగానే కాకుండా గోళ్లు పెళుసుబారిపోకుండా, గోరుచుట్టు వ్యాధులు రాకుండా ఉంటాయి.

- తాటి విజయలక్ష్మి, వెంకటాపూర్

గోరింటాకు పెట్టుకోవడం మంచిది



గోరింటాకు పెట్టుకోవడంతో అంటు రోగాలు దరికి చేరవు. గోరింటాకు శరిరాన్ని చల్లబరుస్తుంది. జ్వరం, తలనొప్పి తగ్గిస్తుంది. రుతువు మారడంతో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్యానికి మేలు.

- డాక్టర్ రిషిత, వెంకటాపూర్ పీహెచ్‌సీ

టాబ్లెట్లను కరిగించి ఒంట్లోకి ఇంజక్షన్

- మత్తుకోసం యువకుల అడ్డదారులు
- ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్న వైనం

వరంగల్ క్రైం, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : నొప్పి నివారణ టాబ్లెట్స్‌ను సిరంజీల ద్వారా ఒంట్లోకి ఎక్కించుకుని మత్తులో తేలుతున్నారు కొందరు యువకులు. వరంగల్‌లోని రంగశాయిపేటలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆపరేషన్, ఇతర సమయాల్లో నొప్పుల నయం కోసం వినియోగించే టైడల్ మందులను కొంత మంది యువత నీటిలో కరగదీసి సిరంజీలతో ఒంట్లోకి ఎక్కించుకొని మత్తులో తేలుతున్నారు. పక్కా సమాచారం మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ డ్రగ్ టీం మంగళవారం రంగశాయిపేటలోని ఆయుష్ ఫార్మసీలో స్థానిక డ్రగ్ అధికారి కిరణ్‌తో కలిసి సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా కొందరు యువకులను ఆదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో రంగశాయిపేటలోని ఆయుష్ ఫార్మసీలో కొనుగోలు చేశామని చెప్పగా సదరు ఫార్మసీలో తనిఖీలు చేయగా ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా 24 గంటలో 40 టైడల్ టాబ్లెట్స్‌ను అధిక రేట్లకు విక్రయించినట్లుగా తేలింది. షాపు నిర్వాహకుడితో పాటు సీజ్ చేసిన టాబ్లెట్స్‌ను డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించినట్టు తెలిపారు. ఈ సోదాల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ డ్రగ్ కంట్రోల్ టీం పోలీస్ అధికారులు ఆర్ఐ శివకేశవులు, ఆర్ఎస్సై మనోజ్, పూర్ణ, నాగరాజు పాల్గొన్నారు.



ప్లకార్డులతో అక్షర చిట్ ఫండ్ ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు


'అక్షర' చిట్‌ఫండ్స్ నుంచి డబ్బులు ఇప్పించండి..

- ప్రధాన కార్యాలయం వద్ద బాధితుల ఆందోళన
- పోలీసుల వైఖరిపై నిరసన

హనుమకొండ టౌన్, జూలై 1(ఆంధ్రజ్యోతి) : హనుమకొండ బాలసముద్రంలోని అక్షర చిట్‌ఫండ్స్ యాజమాన్యం నుంచి డబ్బులు ఇప్పిస్తామని పోలీసులు మాట ఇచ్చి పట్టించుకోవడం లేదని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నక్కలగుట్టలోని చిట్‌ఫండ్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న సుబేదారి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. గతంలో ఆందోళన చేపట్టిన సమయంలో పోలీసులు చిట్‌ఫండ్ యజమాని నుంచి డబ్బులు ఇప్పిస్తామని మాట ఇచ్చారని తెలిపారు. ఇచ్చినమాట ప్రకారం డబ్బులుఎందుకు ఇప్పించడం లేదని ఖమ్మంకు చెందిన పీవీ రామకృష్ణ, హైదరాబాద్‌కు చెందిన పెండ్యాల ప్రవీణ్‌కుమార్, ఎస్.వెంకటేశ్వర్లు నిలదీశారు. 2021నుంచి బాధితులకు చిట్‌ఫండ్ యాజమాన్యం డబ్బులు ఇవ్వడం లేదని, పలుమార్లు కార్యాలయాల చుట్టు తిరిగినా న్యాయం జరగడం లేదని తెలిపారు. గత ఏడాది నవంబరులో అప్పటి ఏసీపీ దేవేందర్‌రెడ్డి యాజమాన్యం నుంచి డబ్బులు ఇప్పిస్తామని, నెలరోజులకు సమయం ఇవ్వాలని కోరినట్లు బాధితులు తెలిపారు. ఇప్పటివరకు డబ్బులు ఇప్పించలేదని, పైగా పోలీసులు చిట్‌ఫండ్ యజమానికి వంతపడుతున్నారనే అనుమానం కలుగుతున్నదని బాధితులు ఆరోపించారు. ఈ సందరంగా కొంతమంది బాధితులు కార్యాలయ షెట్టర్‌లను ధ్వంసం చేసే ప్రయత్నం చేయగా సీఐ ఎం.రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు. కొద్దిసేపు పోలీసులకు బాధితులకుమధ్య తోపులాట జరిగింది. మూడుగంటల పాటు ఆందోళన చేసిన అనంతరం ఏసీపీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు చేశారు.

డుమ్మా ఉద్యోగుల ఆటలు సాగవు..

- జీడబ్ల్యూఎంసీలో హాజరు విధానంలో మార్పులు
- మరో వారం రోజుల్లో ఫేస్ ఐడీతో కొత్త సాఫ్ట్‌వేర్
- లోపాలకు చెక్ పెట్టేందుకు కొత్త కమిషనర్ చర్యలు



గ్రేటర్ కార్యాలయంలో పని చేయని బయోమెట్రిక్ మిషన్

వరంగల్ కార్పొరేషన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన చహత్ బాజ్‌పాయ్ కొద్ది రోజుల్లోనే ప్రక్షాళన ప్రారంభించారు. గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో చాలా మంది సిబ్బంది ఉదయం, సాయంత్రం కార్యాలయాలకు వచ్చి బయోమెట్రిక్ హాజరు వేసి విధులకు డుమ్మా కొట్టి వ్యక్తిగత పనులపై దృష్టి సారిస్తున్నట్టు గుర్తించి బయోమెట్రిక్ హాజరు నిలిపి వేశారు. దీంతో మంగ శవారం ఉదయం నుంచి గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయంతో పాటు కాజీపేట, నక్కలగుట్ట, కాశిబుగ్గ, పబ్లిక్‌గార్డెన్ ప్రాంతాలతో పాటు ఫీల్డ్‌లో ఉన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్ల వద్ద ఉన్న బయోమెట్రిక్ మిషన్‌లు పని చేయలేదు. దీంతో కార్యాలయానికి వచ్చిన సిబ్బంది ఒక్క సారిగా అవాక్కై. సంబం ధిత అధికారి వద్ద మ్యాన్‌వల్ హాజరు వేసుకున్నట్టు తెలిపారు. బయోమెట్రిక్ మిషన్ ద్వారా లోపాలు జరుగుతున్నాయని కమిషనర్ గుర్తించి కొత్త పద్ధ తికి శ్రీకారం చుట్టినట్టు సిబ్బంది తెలుసుకుని రిలాక్స్ అయ్యారు.

కొత్త సాఫ్ట్‌వేర్.. కొత్త మిషన్లు..

నగర పాలక సంస్థలో ప్రభుత్వ, ప్రైవేటు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నట్టు హాజరు ధృవపరిచే మిషన్లు 9 సంవత్సరాల క్రి తం హైదరాబాద్‌లో ఓ సంస్థ నుంచి 120 మిషన్లు కొనుగోలు చేశారు. ఓ ప్రైవేటు కాంట్రాక్టర్ అప్పటి నుంచి ఇప్పటి వరకు కాంట్రాక్ట్ తీసుకుని బయోమెట్రిక్ మిషన్ల పనితీరు. మరమ్మతులు చేస్తున్నాడు. ఇటీవల అతడి కాంట్రాక్టు ముగియడం కొత్త కమిషనర్ రావడం అడ్డదారి ఉద్యోగుల అస్తిత్వానికి అడ్డంకిగా మారింది. రెండు రోజుల క్రితం కొత్త సాఫ్ట్‌వేర్‌తో కూడిన కొత్త మిషన్లు కొనుగోలు చేయాలని కమిషనర్ ఐటీ సెక్షన్ అధికారులను ఆదేశిం చడంతో మంగళవారం నుంచి బయోమెట్రిక్ హాజరు నిలిపి వేసినట్టు తెలిపారు. దీంతో సర్వర్ డౌన్ అని వచ్చిందని తెలిపారు. కాగా, మరో వారం రోజుల పాటు మ్యాన్యువల్ హాజరు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. కాగా, కొత్తమిషన్‌లు వారంలో కొనుగోలు చేసి ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఔట్‌సోర్సింట్ సిబ్బంది, కార్మికుల గుర్తింపును ముఖం, ఐరిస్‌తో ఫీడ్ చేసి హాజరు నిర్వహణ జరుగుతుందని ఐటీ అధికారులు వెల్లడించారు. వారం రోజుల పాటు మ్యాన్‌వల్ హాజరు తీసుకోవడం జరుగుతుందన్నారు.

యూరియా కృత్రిమ కొరత సృష్టించొద్దు..

వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అనురాధ



రైతులతో మాట్లాడుతున్న డీఏవో అనురాధ

నెక్కొండ, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అనురాధ తెలిపారు. మంగళవారం నెక్కొండలోని ఎరువుల విక్రయ షాపులను తనిఖీ చేశారు. అనంతరం సొసైటీ గోదాముల వద్ద రైతులతో మాట్లాడారు. జిల్లాలో యూరియా కొరత లేదని చెప్పారు. రైతులు పంటల దశను అనుసరించి అవసరమైన యూరియా మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుతం ఖరీఫ్‌కు సంబంధించి వరి, పత్తి, మొక్కజొన్న సాగుకు సరిపడా యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని వివరించారు. అధిక యూరియా వాడడం వల్ల ఆర్థికంగా నష్టం జరగడమే కాకుండా పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరిగి దిగుబడులు తగ్గుతాయన్నారు. నానో యూరియా, నానో డీఏపీల వాడకంతో ఆశించిన దిగుబడి పొందవచ్చన్నారు. రైతులకు ఎరువులు, పురుగు మందులను విక్రయించి తప్పకుండా బిల్లులను ఇవ్వాలని షాపుల యజమానులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏవో నాగరాజు, సొసైటీ సీఈవో మోడం సురేష్, రైతులు పాల్గొన్నారు.

బెల్టుతో ఉరేసి.. కత్తితో పొడిచి..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

- బంగారం కోసమే నవీన్‌కుమార్ హత్య
- నిందితుడు ప్రవీణ్ సహా సహకరించిన మహిళ అరెస్టు

కాజీపేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండ జిల్లా కాజీపేటలో ఇటీవల వడ్డీ వ్యాపారి నవీన్‌కుమార్ హత్య జరిగిన విషయం తెలిసిందే. నిందితులను పోలీసులు మంగళవారం అరెస్టు చేసి మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. నవీన్ కుమార్ హత్య బంగారం కోసమే జరిగిందని పోలీసులు నిర్ధారించారు. వడ్డీ డబ్బుల ఇవ్వాలని నవీన్ చేసిన ఒత్తిడి ఓ వైపైతే.. అతడి ఒంటిపై ఉన్న లక్షల్లో ఉన్న బంగారు ఆభరణాల దోచుకోవాలనే ఆలోచనతోనే హత్యకు పన్నాగం పన్ని నిందితులు బంగారంతో పరారీ అయ్యారని కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

నేర చరిత్ర.. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశ, ఉద్యోగం కోల్పోవడం, ఓ మహిళతో అక్రమ సంబంధం ఉన్న గడ్డం ప్రవీణ్ కుమార్.. ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ప్రవీణ్ కుమార్.. గుండ రజనితో కలిసి శుక్రవారం వరంగల్ గిర్మాజీపేటకు చెందిన గడ్డం నవీన్‌కుమార్‌కు ఫోన్ చేసి, తాము తీసుకున్న అప్పు తిరిగి ఇస్తామని నమ్మబలికి కాజీపేట రైల్వే క్వార్టర్స్‌కు పిలిపించారు. ఫుల్లుగా మద్యం తాగించాక నవీన్ మీద ప్రవీణ్ కుమార్ కూర్చొని బెల్టుతో ఉరివేశాడు. ఈ క్రమంలో నవీన్ కుమార్ కాళ్లను రజనీ చున్నీతో కట్టేసింది. ఇంట్లో ఉన్న కత్తితో నవీన్‌పై దాడిచేసి హత్య చేశారు. నవీన్ మృతిచెందాక అతడిపై ఉన్న బంగారం ప్రవీణ్ తీసి రజనికి ఇచ్చి ఆలేరుకు పంపించాడు. మృతుడి భార్య త్రిపురాది మాదవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో మంగళవారం కడిపికొండ ఆర్వోబీ వద్ద నిందితుడు పోలీసులు తనిఖీల్లో పట్టుబడ్డాడు. రజనిని భువనగిరి జిల్లా ఆలేరు మండలం మర్రిగూడెం వద్ద పట్టుకున్నామని ఆమె వద్ద మృతుడి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులు గడ్డం ప్రవీణ్ కుమార్, గుండ రజనిలపై పలు కేసులు ఉన్నాయి. నకిలీ నోట్ల చలామణితో సంబంధం ఉందన్న నేరంతో ప్రవీణ్‌కుమార్‌పై పాలకుర్తి, సుబేదారి పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నాయని చెప్పారు. వీరిద్దరు ఆరు కేసుల్లో నిందితులు అని చెప్పారు. హత్య కేసులో బంగారం, ప్రవీణ్‌కుమార్ బైక్, నవీన్‌కుమార్ బైక్‌ను, హత్య చేసిన కత్తిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈసమావేశంలో ఇన్‌స్పెక్టర్ వై. సుధాకర్‌రెడ్డి, ఎస్సై వి.నవీన్‌కుమార్ ఉన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కొడుకు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్ర గాయాలు



వినోద(ఫైల్)

సంగెం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): డబ్బులు ఇవ్వలేదనే కోపంతో తల్లి ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో తీవ్ర గాయాలతో ఎంజీఎంలో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి ముత్తినేని వినోద(60) మృతి చెందింది. ఎస్సై నరేష్, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని సాంబయ్య- వినోద దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. టెక్స్‌టైల్స్ పార్కు నిర్మాణంలో సాంబయ్యకు చెందిన వ్యవసాయ భూమి ఉంది. ప్రభుత్వం ఆ భూమికి డబ్బులు అందించింది. అందులో నుంచి మరో చోట భూమిని కొనుగోలు చేశారు. మిగిలిన డబ్బు రూ.5 లక్షలను మండల కేంద్రంలోని బ్యాంకులో ఉంచారు. ఆ డబ్బును విడిపించి ఇవ్వాలని తల్లి వినోద, తండ్రి సాంబయ్యను కుమారుడు సతీష్ ఒత్తిడి చేశాడు. వారు ఒప్పుకోకపోవడంతో కుంటపల్లిలో ఇంట్లో నిద్రిస్తున్న తల్లిపై సతీష్ పెట్రోల్ పోసి నిప్పంటించాడు. తీవ్ర గాయాలైన తల్లి వినోదను 108 వాహనంలో వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. వినోద మృత దేహానికి మంగళవారం ఎస్సై పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అధికార హస్తం.. అసంతృప్తే సమస్తం!

(3వ పేజీ తరువాయి)



కూడా పార్టీలో నెలకొన్న విభేదాలకు అద్దం పట్టిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ద్వితీయ శ్రేణినేతల్లో అసంతృప్తి..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం గడిచింది. పదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉండి, పార్టీని కాపాడుకునేందుకు ఆస్తులు అమ్ముకున్న నేతలు ఉన్నారు. అధికారంలోకి వస్తే ఏదైనా పదవి రాకపోతుందా అనే ఆశతో గత అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా పని చేశారు. తీరా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ద్వితీయ శ్రేణి నేతల ఆశలు గల్లంతవుతున్నాయి. ఇప్పటి వరకు ప్రకటించిన రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదువుల్లో బడా నేతలకే అవకాశం దక్కింది. ఇంకా అనేకమందికి నామినేటెడ్‌పై అధిష్ఠానం హామీ ఇచ్చింది. వీటితో పాటు ఇప్పటికీ కొన్ని జిల్లాల్లో గ్రంథాలయ చైర్మన్ పదవులను కూడా ప్రకటించలేదు. ప్రధానంగా వరంగల్ జిల్లాలో నామినేటెడ్ పదవులపై నేతల మధ్య విభేదాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ద్వితీయశ్రేణి నేతలు వాపోతున్నారు. గత జనవరిలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పాలక మండలిని ప్రకటించారు. కానీ, నేతల మధ్య విభేదాలతో ప్రమాణస్వీకారం కూడా చేయకుండానే రద్దు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక ప్రముఖ ఆలయాలు ఉన్నాయి. వీటిలో చాలా వరకు పాలక మండళ్లు లేవు. వ్యవసాయ మార్కెట్‌లకు కూడా ఇదే పరిస్థితి. జిల్లా స్థాయి నామినేటెడ్ భర్తీతో పాటు రాష్ట్ర స్థాయిలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ల పోస్టులు దక్కుతాయనే ఆశతో అనేకమంది ద్వితీయ శ్రేణి నేతలు నిరీక్షిస్తున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రుల మధ్య విభేదాలతో ఏడాదిన్నర కాలం గడిచి పోయిందని, తమ పదవుల మాటేమిటనే ఆవేదన వ్యక్తం అవుతోంది. అధిష్ఠానం వద్దకు తమ పదవుల ఫైల్ కాకుండా ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకునే ఫైల్ పట్టుకుని తిరుగుతున్నారని, దీంతో తమకు పదవులు ఎప్పుడనే ఆవేదనలో క్యాడర్ ఉంది.

పదవులు లేవాయే.. పంచాయతీ ఎట్లా..?

నామినేటెడ్ పదవుల మాట దేవుడెరుగు.. కనీసం పార్టీ పదవులైనా వస్తాయని ఎదురు చూస్తున్న నేతలకు నిరాశే మిగులుతోంది. ఇప్పటికే పొరుగు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీ కార్యవర్గాల ఏర్పాటు ప్రక్రియనే మరిచిపోయారని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. మండల కార్యవర్గాలు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలతో పాటు అనుబంధ సంఘాల కమిటీలను నియమించాల్సి ఉంది. ఇవి భర్తీ చేస్తే అనేక మందికి పదవులు లభిస్తాయని ఆశపడుతున్నారు. జిల్లా కార్యవర్గాలు కూడా ఏర్పాటు చేయాల్సి ఉందని, అయితే ఎవరు వీటిపై ఫోకస్ చేయడం లేదని ద్వితీయ శ్రేణి నేతలు వాపోతున్నారు. ఇప్పటికే అనేక మంది నేతలు జిల్లా కాంగ్రెస్ పదవులపై నజర్ వేశారు. మే చివరి నాటికే కమిటీలు పూర్తి చేయాలని నిర్ణయించినప్పటికీ, ఆ దిశగా అడుగులు పడడం లేదని వాపోతున్నారు. హనుమకొండ, మహబూబాబాద్, వరంగల్, జనగామ డీసీసీ పదవులకు భారీ డిమాండ్ ఉంది. కాగా, సెప్టెంబరు 30వ తేదీలోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈలోగా పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులను భర్తీ చేయకుంటే గ్రామాల్లోకి ఎలా వెళ్లాలని నేతలు ఆవేదన చెందుతున్నారు. మీకే పదవులు లేవు.. మమ్ముల్ని మీరెలా గెలిపిస్తారని ఆశావహుల నుంచి ప్రశ్నలు ఎదుర్కోనాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.


స్వామివారిని దర్శించుకున్న భక్తులు

ఘనంగా సువర్ణ పుష్పార్చన

చిలుపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : అష్టదళ పాదపద్మారాధనను పురస్కరించుకుని చిలుపూర్ గుట్ట బుగులు వేంకన్న దేవాలయంలో సువర్ణ పుష్పార్చన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో భాగం లక్ష్మీప్రసన్న స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం చైర్మన్ శ్రీధర్‌రావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని టీటీడీ తరహాలోనే బుగులు వేంకన్న ఆలయంలో కార్యక్రమం చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

పంటపై విషం

పెరిగిన రసాయన ఎరువుల వాడకం



తరిగొప్పుల, జూలై 1(ఆంధ్రజ్యోతి): పంట సాగులో రసాయనిక ఎరువుల వాడకం మితిమీరుతోంది. ఎరువుల వినియోగంతో పంట దిగుబడి, పర్యావరణం, ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. అవగాహన లేక చాలా మంది రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరువులు, పురుగుల మందులు వాడుతున్నారు. ప్రభుత్వ నిషేధిత రసాయనాలను విచక్షణరహితంగా వినియోగిస్తున్నారు. సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారిస్తే తక్కు పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలో వరి, మొక్క జొన్న, మిరప, బీర, గోరుచిక్కుడుతో పాటు సీజన్‌కు అనుగుణంగా వివిధ రకాల పంటలు, కూరగాయలను సాగు చేస్తున్నారు. ఆయా పంటలకు ఆశించే తెగుళ్లను నివారించేందుకు రైతులు విచ్చల విడిగా ఎరువులు, పురుగుల మందులను వినియోగిస్తున్నారు. దీంతో రైతులపై అదనపు భారం పడుతోంది. రైతులు ఉపయోగించే గ్లైఫోసెట్, రసాయనిక ఎరువులతో భూసారం తగ్గిపోవడంతో పాటు ఆశించిన స్థాయిలో దిగుబడి రాక పోవడంతో రైతులు నష్టాల పాలవుతున్నారు.


భూసార పరీక్షలు చేస్తున్న వ్యవసాయాధికారులు

సేంద్రియ ఎరువులే మేలు...

సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారం పెరగడంతో పాటు దీర్ఘకాలంగా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడకంతో ఆహార పదార్థాలు విషతుల్యమవుతున్నాయని హెచ్చరిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంతో పర్యావరణానికి మేలు చేకూరుతుందని, రైతులకు పెట్టుబడి బారం తగ్గుందంటున్నారు. ఏదైనా రసాయనిక ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

మనోహిత్ విక్రమ్ రావు, వ్యవసాయ అధికారి

రైతులు పంటల సాగులో తగిన జాగ్రత్తలు పాటించాలి. వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకంలో సలహాలు తీసుకోవాలి. లేదంటే పంట దెబ్బతినే అవకాశం ఉంది. సేంద్రియ ఎరువుల వినియోగం, షీల్డు మట్టి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం.



పాదయాత్రగా నిఖిలేశ్వరానంద భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక గురువు, తంత్రశాస్త్ర నిఖిలే శ్వరానంద స్వామి భక్తులు చేపట్టిన గురు పూర్ణిమ పల్లకి పాదయాత్ర మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్‌కు చేరుకుంది.భక్తులు మాట్లాడుతూ హన్మకొండ పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీ నుంచి నెమలిపైన స్వామివారి పటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా రూపొందించిన రథంతో పాదయాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. పాదయాత్ర మొదటి రోజున హన్మకొండ నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామ సాయి బాబా ఆలయం వరకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రావణ్, అనిల్, తేజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ చేయడంలో ల్యాబ్ టెక్నీషియన్ల తిప్పలు


ఆస్పత్రిలో పనిచేయని సీపీయూ

బచ్చన్నపేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ సీపీయూ మరమ్మతుకు నోచుకోక రోగుల వివరాలు ఆన్‌లైన్ చేసేందుకు బచ్చన్నపేట ఆస్పత్రి సిబ్బంది నానాతంటాలు పడుతోంది. ఆస్పత్రికి వచ్చే రోగుల నుంచి సేకరించిన రక్తంను పరీక్షలకు పంపే ముందు రోగికి సంబంధించి చేయాల్సిన పరీక్షల వివరాలు ఆన్‌లైన్ చేస్తారు. కానీ ఆస్పత్రిలో నెల రోజుల నుంచి సీపీయూ చెడిపోవడంతో వివరాల నమోదుకు ల్యాబ్ టెక్నీషియన్లు ఇబ్బంది పడుతున్నారు. సేకరించిన రక్తం నమూనా బాటిళ్లను పట్టుకుని కంప్యూటర్ కలిగిన ఫార్మా గదిలోకి, వైద్యులు ఓపీ చూసే గదిలోకి వెళుతూ ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ల్యాబ్‌లో కంప్యూటర్ సిస్టం పాడైపోయిన పట్టించుకోకపోవటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బురదరోడ్డుపై బడికెట్లా వెళ్లేది..


బురదలోంచి వెళ్తున్న విద్యార్థులు

చిలుపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డంతా బురదమయం కావడంతో కొండాపూర్ శివారు ఎర్రకుంటతండా విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తండా సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు వెళ్లే మార్గం బురదతో నిండింది. అదేమార్గంలో వెళ్లాల్సిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎక్కడ జారిపడతామేమోనని భయపడుతున్నారు. హెచ్‌ఎం వాణిరాణి మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేందుకు స్థానికులు చొరవ చూపాలని కోరారు.

ఇసుక డంప్ సీజ్


ఇసుక డంప్‌ను సీజ్ చేసిన ఆర్ఐ

రఘునాథపల్లి, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆరు ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్ మంగళవారం సీజ్ చేశారు. మండల కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో సర్వీస్ రోడ్డు పక్కన తుమ్మ జోజి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన సుమారు ఆరు ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను రెవెన్యూ అధికారలతో పాటు పోలీసులు పరిశీలించి, ఎలాంటి అనుమతులు లేకుండానే ఏర్పాటు చేసిన ఇసుక డంప్‌గా గుర్తించి సీజ్ చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కుమార స్వామి, ప్రజలు రంగు రాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి


మందులను సబ్ సెంటర్‌లకు తరలించేందుకు సిద్ధమవుతున్న ఆశలు

బచ్చన్నపేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం కావడంతో జ్వరాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సృజన సూచించారు. మంగళవారం పీహెచ్‌సీలో ఆరోగ్య ఉపకేంద్రాలకు మందులు పంపించారు. ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలతో మాట్లాడారు. ఉపకేంద్రాలకు సరిపడా మందులు అందించటం జరుగుతుందని, జ్వర పీడితులు ఎక్కువగా ఉంటే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యే పల్లాకు నాయకుల పరామర్శ

నర్మెట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మండల బీఆర్ఎస్ నాయకులు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నర్మెట అధ్యక్షుడు నక్కల రవి, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి గడపురం శశిరత్, మండల యువజన నాయకుడు గంగం ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

● తరిగొప్పుల(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పల్లాను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లో పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు ముద్దసాని వెంకట్ రెడ్డి, వంగ రామరాజు, ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, సాయిల్ల రాజు, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, తుపాకుల సత్తయ్య, కొండకుమార్ పాల్గొన్నారు.

నెల్లుట్లను సందర్శించిన తమిళనాడు అధికారుల బృందం


జీపీని సందర్శించిన తమిళనాడు బృందం

లింగాలఘణపురం, జూలై1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెల్లుట్ల గ్రామాన్ని మంగళవారం తమిళనాడు అధికారులు, ప్రజాప్రతినిధుల బృందం సందర్శించి పారిశుధ్య చర్యలను పరిశీలించారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యక్రమం కింద గ్రామపంచాయతీ పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించేందుకు జిల్లాకు వచ్చిన తమిళనాడుకు చెందిన సర్పంచ్‌లు బ్లాక్ ప్రెసిడెంట్‌లతోపాటు మండల, జిల్లాస్థాయి అధికారులు డీపీవో స్వరూప ఆధ్వర్యంలో నెల్లుట్ల గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా తడి-పొడి చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ, నర్సరీలో మొక్కల పెంపకంపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో మాధురిషా, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ చిట్ల స్వరూపారాణి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు పర్యావరణంపై అవగాహన అవసరం


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

జనగామ కల్చరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): యువతకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరమని ఆధ్యాత్మికవక్త, గోసేవ విభాగం తెలంగాణ ప్రాంత ప్రశిక్షణ ప్రముఖ్ డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జనగామలోని సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో జరిగిన హిందూ సంస్థల ప్రతినిధుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు వ్యవసాయం, పశు సంరక్షణ, పోషణలపై త్వరలో అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో చిలువేరు హర్షవర్ధన్, మాధవరెడ్డి, ముక్క స్వామి, చిక్కుడు నగేష్, సత్యం, అంచూరి రమేష్, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, యామంకి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డును పూర్తి చేయండి


నిలిచిపోయిన రోడ్డు పనుల వద్ద గ్రామస్థులు

రఘునాథపల్లి, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవర్దనగిరి-గోపాల్ స్వామితండా బీటీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి కంకర కష్టాల నుంచి గట్టెక్కించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు తండావాసులు వేడుకుంటున్నారు. గోవర్దనగిరి నేషనల్ హైవే నుంచి గోపాల స్వామి తండా వరకు నిర్మించే మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు కోసం కంట్రాక్టరు కంకరపరిచారు. తారు వేయకపోవడంతో కంకరపై నడవాలన్నా, వాహనాల రాకపోకలు సాగించాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. కంకరతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొంటున్నారు. ఈ మేరకు తండావాసులు మంగళవారం రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ధరావత్ శంకర్ నాయక్, బానోతు విజయ్ కుమార్, భూక్య భిక్షపతి, పాండ్యా, రూప్‌సింగ్, జయరాం, గుగులోతు అమ్రు, వాగీయ, పాప్‌సింగ్, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

బెనిఫిట్స్ రాక పెన్షనర్ల అవస్థలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు, ఉద్యోగులు తన సర్వీస్ కాలంలో పొదుపు చేసి దాచుకున్న రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రిటైర్ అయిన వారికి 15నెలలు కావస్తున్నా అందించకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పెన్షనర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.విజేందర్ రెడ్డి, అధ్యక్షుడు ఇ.ఇంద్రసేనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.కొంరెల్లి మాట్లాడారు. 35ఏళ్లు పొదుపు చేసుకున్న బెనిఫిట్స్ విడుదలలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పిల్లల పెళ్లి, ఆరోగ్య సమస్యలు, గృహ, వాహన రుణాల ఈఎంఐల చెల్లింపు తదితర అవసరాల కోసం నానాపాట్లు పడాల్సి వస్తోందన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్మెట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. హన్మంతాపూర్‌కు చెందిన రాయరపులక్ష్మికి రూ.60 వేలు, దండిగా స్వప్నకు రూ.37,500 చెక్కులను అందించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, గ్రామ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, నాయకులు వలబోజు శ్రీనివాస్, మంకెన మోహన్‌రెడ్డి, రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ ఎసళ్ల అంజయ్య, కాల్వ అశోక్, తీగుళ్ల భూపతిరెడ్డి, భూక్య శంకర్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

బండ్లబాటను పునరుద్ధరించాలి

చిలుపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ పొలాలకు వెళ్లే పొనాదిబాటను పునరుద్ధరించి తమకు న్యాయం చేయాలని కృష్ణాజీగూడెంకు చెందిన సాదం రాజగొల్ల - గీత దంపతులు అధికారులను వేడుకున్నారు. మంగళవారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ, గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాలకు వెళ్లే మార్గంలో తమ పూర్వీకుల నుంచి పొనాదిబాట (బండ్లబాట) ఉందని, ఇటీవల ఓ రైతు దాన్ని అతని భూమిలో కలుపుకుని సేద్యం చేసుకుంటున్నాడని ఆరోపించారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఘటించాలి: సీఐటీయూ

బచ్చన్నపేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహ ఆవరణలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల మాయలో పడి సామాన్యులను విస్మరిస్తోందన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న 29చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాజు, కిష్టయ్య, కకయ్య, పెంటయ్య, సిద్దులు, బాపు రావు, రవి, లక్ష్మీ, కల్పన పాల్గొన్నారు.

పెన్నులు, నోట్‌బుక్‌ల పంపిణీ



కొడకండ్ల జూలై 1 (ఆంధ్రజ్యోతి): హక్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దాత మౌనికారెడ్డి దంపతులు డైరీలు, నోట్ బుక్స్, పరీక్ష ప్యాడ్లు, వాటర్‌బాటిల్స్, గ్లాసులు, స్పూన్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయురాలు శ్రీవణ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచనలో విద్యార్థి ప్రతిభ



స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలో స్టేషన్ ఘన్‌పూర్ మోడల్ స్కూల్ విద్యార్థి చిదురాల చందు ప్రతిభ చూపాడు. ధర్మపురి శేషప్ప కవి జీవితం-సాహిత్యం అనే అంశంపై సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీలో చందు తృతీయ స్థానం దక్కించుకున్నాడు. తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ మాజీ సలహాదారు, ఐఏఎస్ కేవీ రమణాచారి చేతుల మీదుగా రూ.2000, ప్రశంసా పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థితోపాటు టీచర్ రమేశ్‌ను అభినందించారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు



స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు స్కూళ్లకు దీటుగా సౌకర్యాలతోపాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ఎంఈవో జి.కొమురయ్య అన్నారు. మంగళవారం శివునిపల్లి పట్టణ యూపీఎస్ పాఠశాలలో స్కూల్ ఉపాధ్యాయురాలు రేవతి తన సొంత ఖర్చుతో 40మంది విద్యార్థులకు షూస్, టై, బెల్ట్, బ్యాడ్జి అందించారు. వాటిని ఎంఈఓతో పాటు కాంప్లెక్స్ హెచ్‌ఎం కె.రమేశ్ విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రియాజుద్దీన్, ఉపాధ్యాయులు పి.రాజేందర్, భూపాల్, అరుణ, సీఓ జీవై గిరి, గౌరమ్మ, విజయ పాల్గొన్నారు.

రఘునందన్ రావుకు పరామర్శ



జనగామ రూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మెదక్ ఎంపీ రఘునందన్‌రావును బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ మంగళవారం పరామర్శించారు. ఆర్థోపెడిక్ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న ఆయన్ను రమేశ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న సుదర్శన్

చిలుపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 7న నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకుడు, అంబేద్కర్ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లందుల సుదర్శన్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం చిన్నపెండ్యాల గ్రామాన్ని సందర్శించిన ఆయన స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. జెండా విష్కరణ, గద్దె నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి చాడ ఏలియా, తోకల చిరంజీవి, అరూరి శ్రీనివాస్, ముత్యాల సంపత్, చుక్క రాకేశ్, ప్రవిన్, లింగం, వినయ్, రాజు పాల్గొన్నారు.

ప్రాణం పోస్తున్న వైద్యులు

ఘనంగా డాక్టర్స్ డే

జనగామ కల్చరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే నిర్వహించారు. మంగళవారం జనగామలోని సంజీవని ఆస్పత్రిలో క్లబ్ అధ్యక్షుడు బండ బిక్షపతి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి శిబిరం నిర్వహించారు. అనంతరం డాక్టర్లు గౌతమ్‌రెడ్డి, అనూషరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. వైద్యులు అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కాముని వెంకటప్రసాద్, కోశాధికారి దాసరి సుమన్, పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్, గాదె నర్సింహులు, యాట వెంకటేశ్వర్లు, కాముని శ్రీనివాస్‌బాబు, ఎలికట్టె నరేందర్, మేడ పూర్ణచందర్, బత్తిని శ్రీశైలం, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్ పీహెచ్‌సీలో వైద్యులను సన్మానించిన లయన్స్ క్లబ్

● బచ్చన్నపేట(ఆంధ్రజ్యోతి): వైద్యవృత్తి ఎంతో ఉన్నతమైనదని పీహెచ్‌సీ వైద్యాధికారి సృజన అన్నారు. ప్రభుత్వాస్పత్రిలో కేక్ కట్‌చేసి సంబరాలు జరిపారు. వైద్యులు, ఆరోగ్యశాఖ సిబ్బంది కలిసి సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు సిద్ధి సుదర్శన్‌రెడ్డి, ప్రసన్నకృష్ణ, రాములు, అరుణకుమారి, దీప్తి, ఝాన్సీ, రమ్య, మాధురి, మమత, బొడ్డు శ్రీనివాస్, స్టాప్‌నర్సులు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు జన్మ ఇస్తే, వైద్యులు పునర్జన్మ ఇస్తారని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కోతి అశోక్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని స్టేషన్ ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లస్టర్ ఆస్పత్రిలో వైద్యులను సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు డి.నరేష్, కె.వేణు, అంబటి కిషన్ రాజు, దస్తగిరి, ఎ.మధుసూదన్, సురేందర్, అనిల్ పాల్గొన్నారు.

● రఘునాథపల్లి(ఆంధ్రజ్యోతి): ఆరోగ్య సంరక్షణ పాలసీలపై డాక్టర్లు ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని సెంట్రల్ బ్యాంకు మేనేజర్ యు.ప్రవీణ్ కుమార్ అన్నారు. వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. డాక్టర్స్ డే సంద ర్భంగా మండలంలోని కోమల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు ఇంజమామ్ అలీ, పావనను కంచనపల్లి సెంట్రల్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ కుమార్ మంగళవారం సన్మానించారు.


బచ్చన్నపేట ఆస్పత్రిలో కేక్ కట్ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

● దేవరుప్పుల(ఆంధ్రజ్యోతి): దేవరుప్పుల లయన్స్‌క్లబ్ ప్రతినిధులు మండల పీహెచ్‌సీ వైద్యాధికారి రాజపూడి రవితేజను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గోలి చిన్న ఉప్పల్‌రెడ్డి, పూర్వ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి, ప్రతినిధులు మర్రి పట్టాభిరామ్‌రెడ్డి, పెద్దాపురం వెంకటేశ్వరశర్మ, గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : జనగామ
Jangaon ACO - 9985425870,
Jangaon - 1 SR - 9963609296
St. Ghanpur - SR - 8247285199
ACM - 9985411664